BCINEET OTT DISTRIBUTION RELEASE

# సినీ-చిత్ర
THERE'S SOMETHING HERE FOR EVERYONE
Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 127 | బుధవారం | 20-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938

## కాక్‌టైల్-2’ ఈవెంట్‌లో
# నోరుజారిన రష్మిక



టాలీవుడ్ స్టార్ బ్యూటీ రష్మిక, కృతి సనన్, షాహిద్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న హారర్ ఫాంటసీ థ్రిల్లర్ ‘కాక్‌టైల్-2’. ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన ‘కాక్‌టైల్’కు సీక్వెల్‌గా రాబోతుంది. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటున్న ఈ సినిమా నుంచి చిత్రబృందం వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తుండగా.. ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక మ్యూజికల్ జర్నీ స్టార్ట్ చేసిన చిత్రబృందం ఓ సాంగ్ లాంచ్ చేయగా.. ఈ వేడుకల్లో పాల్గొన్న రష్మిక నోరు జారి బూతు పదం పలకడం నెట్టింట చర్చనీయాంశంగా మారింది. రష్మిక తన కోస్టార్ కృతి సనన్‌పై ప్రశంసలు కురిపిస్తూ.. అనకూడని మాట అనేయడంతో నెటిజన్లు షాక్ అవుతున్నారు. “కాక్‌టైల్-2లో ఏదో ఒక కొత్త దనం ఉంది.

కృతి నువ్వు చాలా హాట్‌గా ఉన్నావు. ఈ విషయం ప్రపంచం మొత్తానికి తెలుసు. అండ్ యూ ఆర్ ఫింగ్ హాట్ అని అనేసింది. కానీ వెంటనే తాను బూతు మాట అన్నానని గుర్తించిన నేషనల్ క్రష్ వెంటనే తన చేతులతో నోరు మూసుకుంది. అంతేకాకుండా తన తప్పును సరిచేసుకుంది. సారీ చెబుతూ.. దాన్ని సైలెన్స్ సెన్సార్ చేసయేయండి అని హిలేరియస్‌గా కౌంటర్ ఇచ్చింది. అలాగే ఆమె చాలా అమేజింగ్.. లుక్ ఎట్ హర్, మా మధ్య చాలా ఎక్కువ ప్రేమ నడుస్తోందని తెలిపింది. ఇక ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో రష్మిక వ్యాఖ్యలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రష్మిక కాస్త హద్దులు దాటి ప్రవర్తించిందని కొందరు విమర్శిస్తుంటే మరికొందరు మాత్రం తన అభిప్రాయం చెప్పడం తప్పు కాదని సమర్థిస్తున్నారు.



## లేడీ డైరెక్టర్స్‌తో
# సినిమా మారిపోతుంది!

యశ్ తన కొత్త మూవీ ‘టాక్సిక్’ ప్రమోషన్స్‌లో బిజీగా ఉంటూ.. వరుస ఇంటర్వ్యూస్ ఇస్తున్నాడు. ఇందులో భాగంగానే ‘టాక్సిక్’ డైరెక్టర్ గీతూ మోహన్‌దాస్‌తో వర్క్ చేసిన ఎక్స్‌పీరియన్స్ షేర్ చేసుకున్నాడు. ‘ఒక మహిళా దర్శకురాలి కింద పనిచేయడం సినిమాకు పూర్తిగా కొత్త ఎమోషనల్ డెప్త్ తెచ్చింది. మగవాళ్లు, ఆడవాళ్లు పరిస్థితులను వేర్వేరుగా చూస్తారు. ఆ మార్పే కథకు కొత్త లేయర్లు యాడ్ చేసింది. మేము జీవితాన్ని ఒకలా చూస్తాం, కానీ మహిళలు ఎమోషన్స్, రియాక్షన్స్, చిన్న చిన్న వివరాలను గమనిస్తారు. మాకు ముఖ్యం కానివి వాళ్ల దృష్టిలో కథకు గుండె లాంటివి అవుతాయి. ఈ ఎక్స్‌పీరియన్స్ వల్ల కథ మరింత రిచ్‌గా, డీప్‌గా, అందరికీ కనెక్ట్ అయ్యేలా మారింది. ఫిమేల్ ఫిల్మ్‌మేకర్ తీసుకొచ్చే సెన్సిటివిటీ సాధారణ సీన్స్‌ను కూడా పవర్‌ఫుల్ మూమెంట్స్‌గా మారుస్తుంది. గీతూ మోహన్ దాస్ కారణంగానే టాక్సిక్‌కు కొత్త సోల్ వచ్చింది’ అంటూ చెప్పుకొచ్చాడు.



# శ్రీలీల షాకింగ్ నిర్ణయం

టాలీవుడ్ క్రేజీ బ్యూటీ శ్రీలీల ప్రస్తుతం తెలుగుతో పాటు హిందీ, తమిళ చిత్రాల్లో నటిస్తూ ఎంతో బిజీగా గడుపుతోంది. అయితే వరుసగా సినిమా అవకాశాలు అందుకుంటున్నప్పటికీ, ఈ ముద్దుగుమ్మకు బాక్సాఫీస్ వద్ద అదృష్టం మాత్రం కలిసి రావడం లేదు. సరైన భారీ హిట్ పడకపోవడంతో ఆమె కెరీర్ కాస్త ఒడిదుడుకులను ఎదుర్కొంటోంది. ఈక్రమంలో.. శ్రీలీల ఒక ఊహించని షాకింగ్ నిర్ణయం తీసుకున్నట్లు సోషల్ మీడియాలో ఒక వార్త విపరీతంగా హల్చల్ చేస్తోంది. ఒకప్పుడు చేతినిండా సినిమాలతో రోజుకు రెండు షిఫ్ట్‌లు మారుస్తూ, అస్సలు క్షణం తీరిక లేకుండా గడిపిన ఈ బ్యూటీ.. ఇప్పుడు వెండితెరకు కొన్నాళ్ల పాటు దూరం కాబోతుందనే టాక్ వినిపిస్తోంది. ఈ వార్త తెలియడంతో ఈ డ్యాన్సింగ్ క్వీన్ అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురవుతున్నారు. అయితే శ్రీలీలకు అవకాశాలు రాక ఖాళీగా ఉందా అంటే.. అస్సలు కాదు! ఆమె కావాలనే సినిమాలకు బ్రేక్ ఇచ్చినట్లు తెలుస్తోంది.

సినిమాల్లోకి రాకముందే శ్రీలీల ఎంబీబీఎస్ చదువుతోంది. గతంలో షూటింగుల బిజీ వల్ల సరిగ్గా చదువుకోలేక, పరీక్షలను కూడా వాయిదా వేసుకుంది. ఇటీవల డాక్టర్ పట్టా పొందిన శ్రీలీల ఇప్పుడు తన ప్రొఫెషనల్ లైఫ్ కంటే.. చదువుకోవాలని గట్టిగా డిసైడ్ అయ్యిందట. హడావుడిగా సినిమాలు చేయడం కంటే, ప్రస్తుతం తన దృష్టినంతా చదువుపైనే పెట్టాలని ఈ షాకింగ్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.శ్రీలీల తీసుకున్న ఈ నిర్ణయం వల్ల ఆమె అభిమానులు కాస్త అప్సెట్ అయినప్పటికీ, ఇది ఆమె భవిష్యత్తుకు మంచిదేనని భావిస్తున్నారు. తన చదువు పూర్తయిన తర్వాత, మళ్లీ సరికొత్త కథలతో, మంచి ప్రాజెక్ట్‌లను ఎంచుకుని సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేయాలని ఆమె ప్లాన్ చేసుకుంటోందట.

# ‘జెట్లీ’ ఓటీటీ విడుదల తేదీ వచ్చేసింది




ప్రముఖ కమెడియన్ సత్య ప్రధాన పాత్రలో నటించిన చిత్రం ‘జెట్లీ’. ఈ సినిమా మే 1న థియేటర్లలో విడుదలైంది. మంచి అంచనాల నడుమ ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రానికి పర్వాలేదనే టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద యావరేజ్ ఫలితాన్ని సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదలకు సంబంధించిన అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్ర డిజిటల్ హక్కులను జియో హాట్‌స్టార్ సంస్థ దక్కించుకుంది. ఇందులో భాగంగా మే 25 నుంచి ఈ సినిమాను తమ వేదికలో ప్రసారం చేయనున్నట్లు అధికారికంగా వెల్లడించింది. దీంతో థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులు ఇప్పుడు ఓటీటీలో ఈ చిత్రాన్ని వీక్షించే అవకాశం పొందనున్నారు. ఇక ఈ సినిమా ఓటీటీ ప్రేక్షకులను ఏ స్థాయిలో ఆకట్టుకుంటుందో చూడాలి. ఈ చిత్రంలో రియా సింఘా హీరోయిన్‌గా నటించగా, వెన్నెల కిషోర్ కీలక పాత్రలో కనిపించాడు. ‘మత్తు వదలరా’ ఫేమ్ రితేష్ రాణా దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి కాల భైరవ సంగీతం అందించారు. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రూపొందిన ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ సమర్పించింది.

# సుడిగాలి సుధీర్ కొత్త సినిమా

జబర్దస్త్ కామెడీ షో ద్వారా మంచి గుర్తింపు సంపాదించుకున్న ప్రముఖ నటుడు, యాంకర్ సుడిగాలి సుధీర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రానికి సంబంధించిన అప్‌డేట్ వచ్చింది. ఈ సినిమాకు ‘సుధీర్ జోకర్’ అనే టైటిల్‌ను ఖరారు చేసిన మేకర్స్, తాజాగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేశారు. టైటిల్‌ను బట్టి చూస్తే ఈ చిత్రం పూర్తి వినోదాత్మకంగా తెరకెక్కనున్నట్లు తెలుస్తోంది. విడుదలైన పోస్టర్‌లో సుడిగాలి సుధీర్ స్టైలిష్ అవతారంలో కనిపిస్తూ ఆకట్టుకున్నాడు. నోట్లో సిగరెట్, చేతిలో కార్డ్స్ పట్టుకుని భిన్నమైన లుక్‌లో కనిపించిన ఆయన పోస్టర్ సినిమాపై ఆసక్తిని మరింత పెంచుతోంది. పోస్టర్‌ను పరిశీలిస్తే ఈ చిత్రంలో కామెడీతో పాటు ఆసక్తికరమైన అంశాలు కూడా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రానికి పీఎస్ సునీల్ పుప్పాల కథ, దర్శకత్వ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విజయ్ దొంకాడ, శ్రీధర్ మక్కువ నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, లియోన్ జేమ్స్ సంగీతం అందిస్తున్నారు. అహ్మద్ షరీఫ్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు చేపట్టారు. అయిషా ఇందులో హీరోయిన్గా కనిపించబోతుంది. ఇక ఈ చిత్రంతో సుడిగాలి సుధీర్ హీరోగా ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



BCINEET
OTT DISTRIBUTION RELEASE

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper

GET FLAT 25% OFFER*
USE CODE : NEW25
ON BCINEET OTT ALL SUBSCRIPTIONS
bcineet
Download the app now >

సంపుటి : 01 | సంచిక : 127 | బుధవారం | 20-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కే | ఫోన్ : 7337375938




## బుచ్చిబాబు పెద్ద రౌడీ

రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో వస్తున్న లేటెస్ట్ మూవీ పెద్ది. స్పోర్ట్స్ బ్యాక్ డ్రాప్ లో వస్తున్న ఈ సినిమాలో హీరోయిన్ గా జాన్వీ కపూర్ మెరుగనున్నారు. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ పూర్తికాగా.. ప్రమోషన్స్ పై చిత్ర బృందం ఫోకస్ చేసింది. ఇందులో భాగంగానే ఇవాళ ముంబై వేదికగా స్పెషల్ ఈవెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రైలర్ లాంచ్ చేశారు. ఈ క్రమంలో హీరోయిన్ జాన్వీ కపూర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

దర్శకుడు బుచ్చిబాబు పెద్ద రౌడీ అంటూ షాకింగ్ కామెంట్స్ చేశారు. సినిమా కోసం చాలా కసిగా పని చేస్తాడని.. ఎంతకైనా తెగిస్తాడని వెల్లడించారు. చూడడానికి అమాయకంగా ఉంటాడు కానీ.. చాలా డేంజర్ అన్నారు. అయితే షూటింగ్ జరిగేటప్పుడు మాత్రం అతని రౌడీయిజం బయటపడదని.. ఒక ఫ్రెండ్ లాగా అందరినీ ట్రీట్ చేస్తాడని జాన్వీ కపూర్ స్పష్టం చేశారు.


తాను ముంబైలో ఉంటున్నప్పటికీ సొంతిల్లు తెలుగు రాష్ట్రాల్లోనే ఉందని వ్యాఖ్యానించారు. అందరికీ నమస్కారం అంటూ తెలుగుపై ప్రేమను చూపారు. ఫ్యూచర్ లో మరిన్ని సినిమాలు చేసి తెలుగు వారందరినీ ఆకట్టుకుంటానని పేర్కొన్నారు. కాగా ఈ ఈవెంట్ లో గాయంతో మెరిసారు రామ్ చరణ్. ఈ సీన్ చేస్తుండగా చరణ్ కు గాయం అయిందని స్వయంగా అయనే చెప్పారు. ఇక ఈ పెద్ది సినిమా జూన్ 4వ తేదీన రిలీజ్ కానుంది.

## వీరవిహారం చేస్తున్న వీరభద్రుడు




కోలీవుడ్ స్టార్ హీరో సూర్య, ఆర్జే బాలాజీ కాంబినేషన్‌లో వచ్చిన తాజా మాస్ యాక్షన్ డ్రామా 'కరుప్పు'. గత శుక్రవారం రిలీజ్ అయిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల సునామీ సృష్టిస్తోంది. మొదటి వీకెండ్ లో రూ. 147 కోట్ల గ్రాస్ రాబట్టిన ఈ సినిమా వీకెండ్ తర్వాత వచ్చే మొదటి సోమవారం టెస్ట్‌లో 'కరుప్పు' చిత్రం అద్భుతమైన వసూళ్లతో డిస్టింక్షన్ మార్కులతో పాసైంది. తమిళనాడులో ఈ చిత్రం సోమవారం నాడు కూడా డబుల్ డిజిట్ కలెక్షన్లను సాధించి ట్రేడ్ వర్గాలను సైతం ఆశ్చర్యపరిచింది.

కేవలం తమిళనాడులోనే కాకుండా దక్షిణాది రాష్ట్రాల్లో కూడా సాలిడ్ వసూళ్లు రాబట్టింది. తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, మరియు కేరళలలో 'కరుప్పు' బాక్సాఫీస్ రన్ అద్భుతంగా సాగుతోంది. తెలుగు స్టేట్స్ లో నాలుగు రోజులకు గాను రూ. 15.50 కోట్ల గ్రాస్ రాబట్టగా రూ. 7.94 షేర్ వసూలు చేసింది. అటు కర్ణాటకలో ఫస్ట్ వీకెండ్ నాటికి రూ. 9.91 కోట్ల గ్రాస్ రాబట్టగా సోమవారం రూ. 1.67 కోట్లు రాబట్టి మొత్తంగా రూ. 11.58 కోట్ల గ్రాస్ తో సూపర్ హిట్ గా నిలిచింది. వర్కింగ్ డేస్ లో కూడా వస్తున్న ఈ సాలిడ్ హోల్డ్ చూస్తుంటే 'కరుప్పు' చిత్రం తన ఫుల్ రన్‌లో చాలా ఈజీగా రూ. 250 కోట్ల క్లబ్ వైపు దూసుకుపోతున్నట్లు ట్రేడ్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సూర్య నటన, కమర్షియల్ ఎలిమెంట్స్ తోడవ్వడంతో ఈ చిత్రం లాంగ్ రన్‌లో మరిన్ని సరికొత్త రికార్డులను సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. సూర్య ఫ్యాన్స్‌కు ఇది పర్ఫెక్ట్ కమ్‌బ్యాక్ బ్లాక్‌బస్టర్ అని చెప్పొచ్చు.




## రాపో 23 కోసం రూత్ లెస్ విలన్

ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని కథానాయకుడిగా నటిస్తూ, స్వీయ దర్శకత్వం వహించబోతున్న క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమాకు సంబంధించిన పూర్తి స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. పలువురు దర్శకులు రచనా సహకారం అందించిన ఈ స్క్రిప్ట్‌ను రామ్ ఫైనల్‌గా లాక్ చేసేశారు. ప్రస్తుతం ఈ సినిమాలో నటించబోయే కీలక నటీనటుల ఎంపికపై యూనిట్ దృష్టి పెట్టింది.

ఈ సినిమాలో విలన్ పాత్ర అత్యంత కీలకం. అందుకోసం విలక్షణమైన నటుడుని తీసుకోవాలని అన్వేషిస్తున్నారు. అందులో భాగంగా తమిళ ఇండస్ట్రీలో మోస్ట్ వాంటెడ్ వర్సటైల్ యాక్టర్ అయిన ఎస్.జె. సూర్య పేరును చిత్ర బృందం పరిశీలిస్తోంది. నిజానికి ఈ పాత్ర కోసం మొదట మలయాళ స్టార్ నటుడు ఫహద్ ఫాజిల్ ను సంప్రదించినట్లు టాక్ వచ్చింది. అయితే రెమ్యునరేషన్స్ తో పాటు కొన్ని కారణాల వల్ల ఇప్పుడు ఎస్.జె. సూర్య వద్దకు ఈ ప్రతిపాదన వచ్చింది. ప్రస్తుతం ఆయనతో రెమ్యునరేషన్ విషయమై చర్చలు జరుగుతున్నాయి. అన్ని అనుకూలంగా కుదిరితే సూర్య ఈ ప్రాజెక్ట్‌లోకి అఫీషియల్‌గా ఎంట్రీ ఇవ్వడం ఖాయం. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో కథానాయికగా 'కేజీఎఫ్' బ్యూటీ శ్రీనిధి శెట్టిని ఎంపిక చేయాలని చిత్ర యూనిట్ భావిస్తోంది. ఇంకా అధికారికంగా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ప్రస్తుతం చర్చల దశలోనే ఉందనేది యూనిట్ టాక్. రామ్ స్వయంగా మెగాఫోన్ పదుతుండటంతో ఈ సినిమాపై అభిమానుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మలయాళ మ్యూజిక్ సెన్సేషన్ సామ్ సీస్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నాడు.

## అటు నందమూరి.. ఇటు మెగా.. ముహూర్తం పెట్టేసారు







మే 21వ తేదీ మాస్ పండగకు వేదిక కాబోతోంది. టాలీవుడ్ ఇద్దరు అగ్ర సీనియర్ స్టార్ హీరోలు అయిన గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, మెగాస్టార్ చిరంజీవి తమ ప్రతిష్టాత్మక చిత్రాలను ఒకే రోజు అధికారికంగా ప్రారంభించనున్నారు. ఒకే రోజు ఇద్దరు పెద్ద హీరోల సినిమాలు లాంచ్ అవుతుండటంతో అటు మెగా ఫ్యాన్స్, ఇటు నందమూరి ఫ్యాన్స్‌తో పాటు యావత్ సినీ ప్రపంచంలో సరికొత్త జోష్ నెలకొంది.

వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న నందమూరి బాలకృష్ణ, సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ కొరటాల శివ కలయికలో రాబోతున్న ఎన్బికే112 ప్రాజెక్ట్ మే 21న గ్రాండ్‌గా లాంచ్ కానుంది. 'పవర్ మీట్స్ పర్పస్' మాస్ బికమ్స్ ఎ మూవ్‌మెంట్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో అనౌన్స్ అయిన ఈ సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. కొరటాల శివ మార్క్ సోషల్ మెసేజ్ బాలయ్య రేంజ్ మాస్ ఎలిమెంట్స్ తోడైతే థియేటర్లలో పూనకాలే అని ట్రేడ్ వర్గాలు భావిస్తున్నాయి. కోలీవుడ్ సెన్సేషన్ అనిరుధ్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండడంతో క్రేజ్ వేరే లెవల్ లో ఉంది.

మరోవైపు 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ తర్వాత మెగాస్టార్ చిరంజీవి, మాస్ డైరెక్టర్ బాబీ కొల్లి కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ మెగా158 కూడా మే 21నే ముహూర్తపు వేడుక నిర్వహించనున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ కోసం 70 ఏళ్ల వయసులో కూడా చిరంజీవి జిమ్‌లో కఠినమైన వర్కవుట్స్ చేస్తూ సాలిడ్ లుక్‌లోకి మారుతున్నారు. ప్రియమణి హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇద్దరు సీనియర్ టాప్ స్టార్స్ ఒకే రోజు తమ కొత్త సినిమాలను ప్రారంభించడంతో ఈ రెండు సినిమాలు ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్స్ లో టాక్ ఆఫ్ ది టౌన్ గా నిలిచాయి.

# సినీ చిత్ర

THERE'S SOMETHING HERE FOR EVERYONE

Daily సినిమా e-News Paper









సంపుటి : 01 | సంచిక : 127 | బుధవారం | 20-05-2026 | ఎడిటర్ : బోయపాటి డి కె | ఫోన్ : 7337375938


## ఇళయరాజాకు 'కరుప్పు' టీమ్ క్షమాపణ

ఇండియన్ చలనచిత్ర పరిశ్రమలో 'మ్యాస్ట్రో'గా, సంగీత ప్రపంచపు సార్వభౌముడిగా వెలుగొందుతున్న లెజెండరీ సంగీత దర్శకుడు ఇళయరాజా పేరు కోలీవుడ్‌లో మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. గత కొన్నేళ్లుగా పలు కాపీరైట్ వివాదాలు, లీగల్ నోటీసుల వల్ల వార్తల్లో నిలిచిన ఇళయరాజా.. తాజాగా సూర్య – త్రిష కాంబినేషన్‌లో బాక్సాఫీస్‌ను షేక్ చేస్తున్న బ్లాక్‌బస్టర్ హిట్ 'కరుప్పు' (తెలుగులో 'వీరభద్రుడు') వివాదంలోకి లాగబడ్డారు. ఈ నేపథ్యంలో..



DREAM WARRIOR PICTURES

**Public Announcement/Press Release**

19/05/2026

Dream Warrior Pictures wishes to express its sincere respect and admiration for **Maestro Mr. Ilaiyaraaja** and his extraordinary contribution to Indian cinema and music, which has inspired generations and continues to hold a special place in the hearts of audiences across the world.

We understand that a particular dialogue appearing in Karuppu has caused concern and has upset him. We sincerely regret that the dialogue has resulted in such sentiments.

There was absolutely no intention to offend, hurt, or disrespect Mr. Ilaiyaraaja, his contribution, or his rights in any manner. The reference formed part of a broader satirical context and was not conceived as a personal remark directed at him.

However, we deeply value and respect his feelings and, as a gesture of our regard, we have decided to remove/modify the concerned portion in future versions and subsequent exploitations of the film.

We extend our sincere regards and continue to hold him in the highest respect.

Dream Warrior Pictures

DREAM WARRIOR PICTURES CHENNAI 600017.

Flat No: B-9, Poes Apartments, Door No: 50/103, Poes Road, Teynampet, Chennai - 600018. Tel: +91 - 44 - 42327789 | mail@dwp.in

చిత్ర నిర్మాణ సంస్థ డ్రీమ్ వారియర్ పిక్చర్స్ అధికారిక ప్రెస్ నోట్ విడుదల చేస్తూ ఇళయరాజాకు బహిరంగ క్షమాపణలు చెప్పడం ఇండస్ట్రీలో సంచలనంగా మారింది. ఈ సినిమా సెకండాఫ్ లో వచ్చే ఒక కీలక సన్నివేశంలో ఇళయరాజాను ఉద్దేశించి వచ్చే ఒక డైలాగ్ పెద్ద వివాదానికి దారితీసింది. ఆ సీన్ రాజా స్థాయికి ఎంతో అనుచితంగా, ఆయనను కించపరిచేలా ఉందంటూ ఇటు ఇళయరాజా అభిమానుల నుండి, అటు సినీ వర్గాల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. వివాదం ముదురుతోందని గ్రహించిన మేకర్స్ వెంటనే రంగంలోకి దిగి ప్రెస్ నోట్ రిలీజ్ చేశారు..

'మా 'కరుప్పు' సినిమాలో సెకండాఫ్‌లో వచ్చే ఒక సన్నివేశంలో మ్యాస్ట్రో ఇళయరాజా గారి ప్రస్తావన వస్తుంది. అయితే, ఆ సీన్‌ను మేము కేవలం హాస్యం (సందర్భోచితం) కోసమే రాసుకున్నాము తప్ప.. కోట్లాది మంది గుండెల్లో కొలువైన ఇళయరాజా గారి గౌరవ మర్యాదలకు భంగం కలిగించాలనే ఉద్దేశం మాకు ఎంతమాత్రం లేదు. ఈ సీన్ వల్ల రాజా గారి మనోభావాలు, అలాగే ఆయన అభిమానుల మనసులు నొచ్చుకున్నందుకు మేము హృదయపూర్వకంగా క్షమాపణలు కోరుతున్నాము. భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకుంటాము' అని తెలిపారు. ప్రస్తుతం ఈ అఫీషియల్ ప్రెస్ నోట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది.



## రజినీకాంత్ సినిమాలో శ్రీదేవి

టాలీవుడ్ యంగ్ హీరోయిన్ శ్రీదేవి 'కోర్ట్' అనే సినిమాతో తెలుగు ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. మొదటి చిత్రంతోనే బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకోవడమే కాకుండా, తన యాక్టింగ్‌తో ప్రేక్షకుల నుంచి మంచి మార్కులు కొట్టేసింది. యంగ్ హీరో రోషన్ సరసన స్క్రీన్ షేర్ చేసుకోగా.. వీరిద్దరి కెమిస్ట్రీ ప్రేక్షకులను మంత్రముగ్దులను చేసిందనడంలో అతిశయోక్తి లేదు. ఈ సినిమా సక్సెస్ తర్వాత ఆమె 'బ్యాండ్ మేళం' అనే మూవీలో యంగ్ హీరో రోషన్‌తో రెండోసారి జత కట్టింది. అయితే, భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ చిత్రం సక్సెస్ అందుకోలేకపోయింది. ప్రస్తుతం శ్రీదేవి తెలుగుతో పాటు కోలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. అక్కడ కేజేఆర్ సరసన నటిస్తూ తమిళ చిత్ర పరిశ్రమలోకి గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమవుతోంది. ఇదిలా ఉండగా, తాజాగా ఈ ముద్దుగుమ్మకు సంబంధించిన ఒక ఆసక్తికరమైన వార్త సోషల్ మీడియాలో తెగ హల్చల్ చేస్తోంది. కోలీవుడ్ సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న ఒక భారీ చిత్రంలో శ్రీదేవికి క్రేజీ ఆఫర్ దక్కిందంటూ పుకార్లు షికారు చేస్తున్నాయి.

ఈ రూమర్స్ రావడానికి అసలు కారణం.. ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన పోస్ట్. రజినీకాంత్ హీరోగా 1991లో వచ్చి క్లాసిక్ హిట్‌గా నిలిచిన 'తళపతి' సినిమాలోని ఒక ఐకానిక్ ఫోజు పక్కన, శ్రీదేవి కూడా అదే స్టైల్లో నిల్చుని దిగిన ఒక ఫోటోను సోషల్ మీడియాలో పంచుకుంది. ఈ పోస్ట్ క్షణాల్లోనే నెట్టింట విపరీతంగా వైరల్ అయిపోయింది. ఇది చూసిన సినీ నెటిజన్లు.. లోకనాయకుడు కమల్ హాసన్ నిర్మాణంలో సూపర్ స్టార్ రజినీకాంత్ హీరోగా రాబోతున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'తలైవర్–173'లో ఈ అమ్మడు నటిస్తోందని, అందుకే ఈ విధంగా హింట్ ఇచ్చిందని పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో హీరోయిన్లు తాము నటించబోయే పెద్ద ప్రాజెక్ట్‌ల గురించి ముందే ఇలాంటి క్రేజీ హింట్స్ ఇస్తున్నారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో పుకార్లు బాగా వైరల్ అయ్యాక, మేకర్స్ నుండి అధికారిక ప్రకటన తెచ్చి సర్ప్రైజ్ చేయడం ఒక ట్రెండ్‌గా మారింది. ఇప్పుడు శ్రీదేవి కూడా సరిగ్గా అదే ఫాలో అవుతూ, సడెన్‌గా రజినీకాంత్ ఫోటోతో పోస్ట్ పెట్టిందని నెటిజన్లు అంటున్నారు.



## బంపర్ ఆఫర్ కొట్టేసిన జాన్వీ

లెజెండరీ నటి శ్రీదేవి వారసురాలిగా బాలీవుడ్‌లో అడుగు పెట్టిన జాన్వీ కపూర్.. కెరీర్ ప్రారంభంలో సరైన కథలను ఎంచుకోలేక అక్కడ వరుస ఫ్లాపులను ఎదుర్కొంది. కానీ, బాలీవుడ్‌లో కాలం కలిసిరాకపోయినా.. సౌత్ ఇండస్ట్రీ, ముఖ్యంగా టాలీవుడ్ మాత్రం జాన్వీకి రెడ్ కార్పెట్ పరిచింది. ప్రస్తుతం ఆమె టాలీవుడ్‌లో మోస్ట్ వాంటెడ్ లక్కీ లేడిగా మారిపోవడమే కాకుండా, ఇప్పుడు కోలీవుడ్‌లోనూ (తమిళం) ఒక బంపర్ ఆఫర్ దక్కించుకుని పాన్–సౌత్ స్టార్‌గా దూసుకుపోతోంది.

తమిళ సినీ పరిశ్రమ (కోలీవుడ్) నుండి వస్తున్న తాజా సమాచారం ప్రకారం.. వర్సటైల్ సీనియర్ హీరో చియాన్ విక్రమ్ తనయుడు, యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో ధృవ్ విక్రమ్ హీరోగా తెరకెక్కబోతున్న ఒక భారీ యాక్షన్ విజువల్ డ్రామాలో జాన్వీ కపూర్ హీరోయిన్‌గా ఎంపికైంది. ఈ పాత్ర కోసం మొదట 'సప్త సాగరాలు దాటి' ఫేమ్ కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ను హీరోయిన్‌గా అనుకున్నారు. కానీ, కొన్ని అనివార్య కారణాలు.. డేట్స్ సర్దుబాటు కాకపోవడంతో ఆమె ఈ ప్రాజెక్ట్ నుండి తప్పుకుంది.

దీనితో చిత్ర యూనిట్ ప్రస్తుతం ఫుల్ ఫామ్‌లో ఉన్న జాన్వీ కపూర్‌ను సంప్రదించగా.. కథ నచ్చడంతో ఆమె వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. దీనితో ధృవ్ విక్రమ్ సరసన జాన్వీ తమిళ ఎంట్రీ ఖరారైంది. ట్రేడ్ వర్గాల అంచనా ప్రకారం.. 'దేవర' సక్సెస్ తర్వాత రామ్ చరణ్ 'పెద్ది' చిత్రం కూడా కనక బాక్సాఫీస్ వద్ద బ్లాక్‌బస్టర్ హిట్ అయితే.. టాలీవుడ్‌లో జాన్వీ కపూర్ నంబర్ వన్ స్థానానికి వెళ్లడం ఖాయం.

## కథను మలుపు తిప్పే సావిత్రిగా



ఓ బ్యాగ్ చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతున్న యాక్షన్ థ్రిల్లర్ 'ది రెడ్ బ్యాగ్'. కబీర్‌సింగ్, ప్రసాద్ బెహరా, రాధ్య, మోనిక ప్రధాన పాత్రధారులు. రవికుమార్ సీరపు దర్శకుడు. హరికృష్ణ సోమిశెట్టి నిర్మాత. చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్నది. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలు పెంచాయి.

తాజాగా ఈ సినిమాలో ప్రత్యేక పాత్ర పోషిస్తున్న రాశి పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ని సోమవారం మేకర్స్ విడుదల చేశారు. ఇందులో ఆమె సావిత్రిగా పవర్‌ఫుల్ రోల్ పోషిస్తున్నదని, కథను మలుపు తిప్పే కీలకమైన పాత్ర ఇదని మేకర్స్ తెలిపారు. స్నేహాసింగ్, ఆకాంక్ష, ఈషాన్ శంకర్, అవినాష్ బదల్, భార్గవి ఇతర పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి రచన: విక్రమ్‌రాజా, కెమెరా: ప్రియేష్ గురుసామి, సంగీతం: శేఖర్ మోపురి.